Eenadu

**Date:** 30, October 08 **Page:** Business

ఈనాడు

# ఒరిస్సాలో భారత్ బయోటెక్ 'బయో-ఫార్మా-ఐటీ' పార్కు

హైదరాబాద్, న్యూస్‌టుడే: దేశంలోనే తొలిసారిగా భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ కంపెనీ ఒరిస్సాలో బయోటెక్-ఫార్మా-ఐటీ పార్కును నెలకొల్పనుంది. ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్య పద్ధతిలో దీన్ని భువనేశ్వర్ వద్ద దాదాపు 55 ఎకరాల స్థలంలో ఏర్పాటు చేసే అవకాశం తమకు లభించినట్లు భారత్ బయోటెక్ వెల్లడించింది. రూ.100 కోట్ల పెట్టుబడితో ఎనిమిదేళ్లలో ఈ ప్రాజెక్టును పూర్తి చేయాల్సి ఉంటుంది. బయోటెక్, ఫార్మా యూనిట్లతో పాటు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కార్యకలాపాలు ఒరిస్సాలో విస్తరించేందుకు ఈ ప్రాజెక్టు దోహదపడుతుందని భారత్ బయోటెక్ సీఎండీ డాక్టర్ కృష్ణ ఎల్లా చెప్పారు. ఇందులో 10 ఎకరాల్లో ప్రత్యేకంగా బయోటెక్ ఇంక్యుబేషన్ సెంటర్‌ను నెలకొల్పుతామని అన్నారు. దీనికి కేంద్ర ప్రభుత్వ బయో టెక్నాలజీ శాఖ చేయూత నిస్తుందని వివరించారు.